క్లుప్తంగా

విజయం వైఎస్సార్ సీపీదే



పోస్టల్ బ్యాలెట్ సెంటర్‌లో పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్

కుప్పం: పోస్టల్ బ్యాలెట్ పొందిన ఉద్యోగులు కూడా జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బల పరచి వైఎస్సార్ సీపీకి అండగా నిలబడ్డారని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని ఆయనతోపాటు చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, చిత్తూరు జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పరిశీలించారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం తథ్య మన్నారు. పథకాలతో మీ ఇంటిలో మంచి జరిగి ఉండే మీ బిడ్డను ఆశీర్వదించండి అని ధైర్యంగా చెప్పిన నేత జగన్ మోహన్‌రెడ్డి అని, ఆయన చెప్పారంటే చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉం దన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అడ్రస్ గల్లం తవడం ఖాయమన్నారు. జెడ్పీ చైర్మన్ గోవిం దప్ప శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సు. ధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

భరత్ గెలుపు కోసం..



రామకుప్పంలో ప్రచారం చేస్తున్న నేతలు

రామకుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. మండ లంలోని అన్ని పంచాయతీల్లో ఇంటింటా కరప త్రాలతో ఓటర్లను అభ్యర్థించారు.కుప్పం ఎమ్మె ల్యేగా భరత్, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమం లో వైఎస్సార్ సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, భరత్ అభిమానులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..



శాంతిపురం: మండలంలోని చెంగుబళ్ల, వడ్డివా నికొత్తూరులో వెస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్, ఆయన సతీమణి దుర్గ మొరస నపల్లె, పాకంపల్లెలో ఇంటింటా కరపత్ర ప్రచా రం చేశారు. అలాగే తుమ్మిశి కొత్తూరులో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, చిన్నారిదొడ్డిలో జెడ్పీ టీసీ సభ్యుడు శ్రీనివాసులు, పోడుచేన్లు, కడప ల్లెలో పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

‘40 ఇయర్స్ ఇండస్ట్రీ’ కుప్పానికి ఏం చేశారు?

- ఇంటింటా ప్రచారంలో ప్రశ్నించిన భరత్ సతీమణి దుర్గ
- జగనన్న పాలనలోనే రెవెన్యూ, పోలీస్ డివిజన్లు ఏర్పాటు
- హంద్రీ–నీవా కాలువ పనులతో తాగు, సాగునీరు
- తన భర్తను గెలిపిస్తే మరెంతో సేవ చేస్తామని అభ్యర్థన



దుర్గకు గజమాలతో స్వాగతం పలుకుతున్న అత్తినత్తం గ్రామస్తులు



బిసానత్తంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దుర్గ

గుడుపల్లి: సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కేఆర్‌జే భరత్ గెలిపించి మరెంతో సేవ చేసే అవ కాశం కల్పించాలని ఆయన సతీమణి దుర్గ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని అత్తి నత్తం, బిసానత్తం, కుప్పిగానిపల్లెలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా పార్టీ మేనిఫెస్టో, ఎమ్మెల్యే, ఎంపీ ముఖచిత్రాలతో ఉన్న కరప త్రాలను ఓటర్లకు అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన నిర్విఘ్నంగా కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి, జగనన్నను సీఎం చేసుకోవాలని కోరారు. కుప్పంలో నాలుగు దశాబ్దాలుగా ఒకే వ్యక్తికి పట్టం కడుతున్నా, ఆయన 14 ఏళ్ల పాటు సీఎంగా ఉన్నా కుప్పం నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ప్రతి పక్ష నేత ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ వివక్ష చూపకుం డా సీఎం ఇక్కడ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, పోలీస్, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయడంతోపాటు కుప్పాన్ని మున్సిపాలిటీ చేశా రని, హంద్రీ–నీవా కాలువ పనులు పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యలకు పరిష్కారం చూపారని వివరించారు. ×40 ఇయర్స్ ఇండస్ట్రీ×గా చెప్పుకునే మనిషి తన హయాంలో ఏ రోజైనా వీటి గురించి ఆలోచించారా? అనేది ప్రజలు జగనన్న పాలనతో బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘన స్వాగతం..ఇంటింటా ఆదరణ

అత్తినత్తంలో దుర్గకు ప్రత్యేకంగా గజమాలతో సత్క రించి ఇంటింటా హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇంటి ఆడ బిడ్డగా నన్ను ఆదరిస్తున్నారు. అక్క చెల్లెమ్మలు, అమ్మలు అందరూ ఎన్నికలలో కూడా ఇదే ఆప్యాయతతో తన భర్తను ఆశీర్వదిం చాలని ఆమె కోరారు. కుప్పంలోనే నివాసం ఉం టున్న తాము ఏ సమస్య వచ్చినా అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మండల కన్వీనర్ రామ క్రిష్ణ, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ దేవరాజు, సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, ఎంపీటీసీ రాజేశ్వరి, సుందరం, నాయ కులు చిన్నరత్నం పాల్గొన్నారు.

నవరత్నాలతో సంక్షేమ పాలన



ఫ్యాను గుర్తు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ

వి.కోట: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నవ రత్న పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసి సీఎం జగన్ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని, ఇలాంటి పరిపాలన కొనసాగా లంటే మరోసారి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థు లను ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే సతీ మణి పావనీగౌడ ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని బైరుపల్లె పంచాయతీలో ఆమె నాయకులు, కార్యకర్తలతో కలసి తన భర్తతోపాటు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో, కరపత్రాలతో ఓటర్లను కలిశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే చరిత్ర జగనన్న అయితే, అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి, తుం గలో తొక్కే చరిత్ర చంద్రబాబుదని ఓటర్లను చెప్పారు. 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మరోసారి గెలిపించాలని కోరారు. టీడీపీ తప్పుడు హామీలను నమ్మి చంద్ర బాబుకు ఓటు వేస్తే రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ సం క్షేమ పథకాలకు మంగళం పాడుతారని హెచ్చరిం చారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ఇళ్ల ముంగిటకే అందిన సేవలను కూడా చంద్రబాబు ఓర్వలేక ఎన్నికల కమిషన్‌కు తన అనుయాయు లతో ఫిర్యాదు చేయించి నిలుపుదల చేశారని, ఫలితంగా సామాజిక పింఛనుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి శాపనార్థాలు బాబుకు తగలక తప్పదన్నారు. గతంలో గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉండేవని, వైఎస్సార్‌సీపీ అధి కారంలోకి వచ్చాక ప్రతి గ్రామానికీ సీసీ రోడ్లు వేసి నట్టు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదిం చాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, నాయకులు నరేంద్ర, బైరుపల్లె సర్పంచ్ నీలమ్మ, కన్వీనర్ శంకర్‌రెడ్డి, బాబు, ఎంపీటీసీ మురుగేష్, నాయకులు సుభాష్, సుబ్రమణ్యం, ఉదయ్, మంజునాథ్, అమరనాథరెడ్డి, సురేష్, గౌడ్, మురళి, సంతోష్‌గౌడ్, రాజ్‌ప్రకాష్, విజయ్, అమ్రేష్ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ‘పోస్టల్ బ్యాలెట్’



పోలింగ్ కేంద్రం వద్దకు వస్తున్న వెంకటేగౌడ

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల కేంద్రంలో ఆదివారం మొదలైన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉపాధ్యాయ, ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. నియో జకవర్గంలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు 1925గా ఉండగా ఆదివారం పోలింగ్ సమయానికి 1300మంది ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ఇంకనూ మరో మూడు రోజులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం ఉండడం తో ఈ ఓటింగ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక, హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసుకున్న 39 మం ది ఇళ్లకు ఎన్నికల సిబ్బంది వెళ్లకపోవడంతో ఒక్క ఓటు కూడా పడలేదు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీ సులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సరళిని పలమనేరు ఎమ్మెల్యే వెం కటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు స్థానిక నేతలతో కలసి పరిశీలించారు.

టీడీపీ నాయకుల హంగామా!

పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతుం డగా ఎన్నికల కేంద్రం వద్దకు భారీగా చేరుకున్న టీడీపీ శ్రేణులు ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డు కున్నారు. దీంతో రెచ్చిపోయి పోలీసులతో వాగ్వా దానికి దిగాయి. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. ఇలా ఉండగా విధుల్లోని పోలీసులు పట్టణ కన్వీనర్ జాఫర్ బైక్‌ను రోడ్డుపై వెళ్లనీయకుం



డా అడ్డుకుని తాళం తీసుకోవడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు సజావుగా సాగాయి.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం..



కొత్తూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న క్రిష్ణమూర్తి

బైరెడ్డిపల్లి: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని ఎం.కొత్తూరు సచివాలయ పరిధిలో రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి ఎన్ని కల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు చంద్రమౌళి, వెంకటేష్, రాజప్ప, దేవేంద్రరెడ్డి, రవి చంద్ర, బాలక్రిష్ణగౌడు, ఎంపీటీసీలు వినాయకం, నాగరాజు, జగదీష్, వైఎస్సార్‌సీపీ నేతలు నాగభూ షణంరెడ్డి, భానుప్రకాష్, జయకుమార్‌రెడ్డి, తబ్రాజ్, ఫైజుల్లా, చంద్రశేఖర్, శంకర్, వెంకటేష్, కుమార్, సంపత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఓవరాక్షన్!



పోలింగ్ కేంద్రం గేటు వద్ద ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

- పోస్టల్ బ్యాలెట్ సెంటర్ వద్ద ప్రచారం
- పసుపు కండువాలు, పార్టీ చిహ్నాలు ఉన్న టోపీలు ధరించి ఓట్ల కోసం అభ్యర్థన
- ఓటుకు రూ.వెయ్యి తాయిలం!



పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్ఓ శ్రీనివాసులు

కుప్పం: సార్వత్రిక ఎన్నికలు ఆదివారం తొలుత పోస్టల్ బ్యాలెట్లతో శ్రీకారం చుట్టారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులకు తొలుత పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం విదితమే. ఈ మేరకు ఆదివారం కుప్పం డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నియో జకవర్గంలో 908 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. దీని కోసం ఎన్నికల అధికారి ఇక్కడ మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు తరలివచ్చారు. ఉద్యోగుల ఓట్లను పొం దేందుకు టీడీపీ నాయకులు ఓవరాక్షన్ చేశారు. ఎన్నికల నిబంధనలకు తిలోదకాలిచ్చి సెంటర్ వద్దే ప్రచారం చేశారు. వాస్తవానికి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లు వంద మీటర్ల దూరంలో ఉం డాలి. అయితే పసుపు కండువాలు, పార్టీ గుర్తు లతో ఉన్న టోపీలు ధరించి అక్కడ ఉద్యోగులను టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థించడం కనిపించింది. అంతేకా కుండా గేటు అడ్డంగా నిలబడి వారిని ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. ఇదంతా ఎన్ని కల కోడ్ ఉల్లంఘనే. ఆదివారం సాయకాలం వరకు 720 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

నాకు అమరన్న ఆశీస్సులు!

- వెంకటేగౌడతో కాంగ్రెస్ అభ్యర్థి



వెంకటేగౌడతో కరచాలనం చేస్తున్న శివశంకర్

పలమనేరు: తనకు టీడీపీ అభ్యర్థి అమరనాథరెడ్డి ఆశీస్సులు ఉన్నాయని, ఎన్నికల బరిలో ఉన్న అందరితో తాను మంచిగానే ఉంటానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శివశం కర్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంక టేగౌడతో వ్యాఖ్యానించారు. స్థానిక పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం వద్ద ఆదివారం వెంకటేగౌడను చూసి శివశంకర్ కొంతసేపు ముచ్చ టించారు. వైఎస్సార్ సీపీ ఓట్లను చీల్చి, లబ్ధి పొందాలనే దూరాలోచనతో కాంగ్రెస్ అభ్య ర్థికి టీడీపీ అభ్యర్థి మద్దతు ఇచ్చారనేది ఇక్కడ బహిరంగ రహస్యమే.


జోరుగా ప్రచారం



పెద్దపంజాణి: అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే టీడీపీ నాయకులు నైజమని మండల కన్వీనర్ బాగారెడ్డి విమర్శించారు. ఆదివారం పెద్దపంజాణిలో పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయం గా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని, పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదించి పట్టం కట్టాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ జీడీబాబు, పార్టీ నాయకులు జాఫర్, షఫీవుల్లా, సతీష్‌రెడ్డి, లతీఫ్, అతావుల్లా పాల్గొన్నారు.

అమరన్నకు తప్పని శీనన్న దెబ్బ!

- అమర్ తీరుకు దాదాపుగా ఖాళీ అయిన టీడీపీ సీనియర్లు
- మొన్న రాజేంద్రన్, నిన్న బోస్, నేడు శ్రీనివాసులు రెడ్డి
- బైరెడ్డిపల్లెలో టీడీపీకి భారీ గండి



శ్రీనివాసులు రెడ్డి

పలమనేరు: చేసిన పాపం ఊరికే పోతుందా!? అంటారు పెద్దలు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీని యర్ నాయకులు ఇప్పుడా పార్టీని వీడారు. పలమనేరులో మంచి పట్టున్న మాజీ ఎంపీపీ గతంలోనే వైఎస్సార్ సీపీలో చేరిపోయారు. ఇటీవల పట్టణంలో టీడీపీ సీని యర్ నాయకులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుభాష్ చంద్రబోస్ సైతం పార్టీకి గుడ్‌బై చెప్పి వైఎ స్సార్‌సీ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా బైరెడ్డిపల్లె మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ ఆర్ శ్రీనివాసులు రెడ్డి సైతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమ క్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలోని పాత కాపు లను చంద్రబాబు అణగదొక్కడం, ఆపై మాజీ మంత్రి పొమ్మనకుండా పొగబెట్టడమే కారణమని నియోజవ ర్గంలోని టీడీపీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

పదేళ్లుగా శ్రీనివాసులురెడ్డిని పట్టించుకోలేదు

బైరెడ్డిపల్లె మండలం లక్కనపల్లెకు చెందిన శ్రీనివా సులురెడ్డి టీడీపీ ఆవిర్భావం నాటికే సర్పంచ్‌గా ఉన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో పార్టీలో చేరి 1995లో జెడ్పీటీసీగా, 2001లో ఎంపీపీగా, 26 ఏళ్లు పార్టీ అధ్య క్షుడిగా పనిచేశారు. దీంతో టీడీపీ టిక్కెట్ కోసం గట్టిగా ప్రయత్నించినా అధిష్టానం ఆయనకు మొం డిచెయ్యి చూపింది. అయితే అప్పటి నుంచి ఇతనుంటే ఎన్నటికైనా తనకు పోటీనేనని గ్రహించిన అమర్, శ్రీనివాసులురెడ్డికి పార్టీలో ప్రాధాన్యత లేకుండా చేసి టీడీపీకి దూరం చేశారు. దీంతో ఆయన దశాబ్దకాలం గా ఎన్నో అవమానాలను పడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి చొరవతో ఇటీవలే వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీలో చంద్రబాబు కంటే మోస్ట్ సీనియర్ అయిన శీనన్న కారణంగా బైరెడ్డిపల్లె మండలంలో టీడీపీకి గట్టిదెబ్బ తప్పదని భావిస్తున్నారు. పార్టీలో ఎవరినీ ఎదగనీయకుండా చేస్తున్న మాజీమంత్రికి ఈ ఎన్నికల్లో చుక్కలు చూపేందుకు టీడీపీ నుంచి వైఎ స్సార్ సీపీలోకి వచ్చిన పెద్దకాపులంతా (పలమనేరు మాజీ ఎంపీపీ రాజేంద్రన్, టీడీపీ ఇన్‌చార్జ్ సుభాష్ చంద్రబోస్) పక్కాగా ముందుకెళ్తుండటం గమనార్హం.



సుభాష్ చంద్రబోస్



మాజీ ఎంపీపీ రాజేంద్రన్

‘బాబు’కు ఏమైంది?

- మాజీ సీఎంగా నువ్ మాట్లాడే మాటలేనా?
- చంపడం..మామను వెన్నుపోటు పొడిచినంత ఈజీ అనుకుంటున్నావా?
- ఓటమి భయంతోనే బరితెగిస్తున్నావా?
- చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడుతున్న జనం
- సర్వే ఫలితాలతో బాబుకు కంటికి కునుకు కరువు
- కుప్పంలో మసకబారుతున్న బాబు ప్రభ



తనకు 40 ఏళ్ల రాజకీయ అనుభవమని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని, దేశ రాజ కీయాల్లో తానో మోస్ట్ సీనియర్ అని గొప్పలు చెప్పుకోవడం చంద్రబాబుకు పరిపాటి. పచ్చమీ డియా ఆయన్ను అలా మోసీ..మోసీ జనానికో ఆయనో గొప్ప నాయకుడు అనే లెవెల్లో కలరిం గ్ ఇచ్చింది..ఇస్తోంది కూడా! పరస్పర స్వప్రయోజనాలే పరమావధిగా ఇలా చేస్తున్నారనేది జగ మెరిగిన సత్యం. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మహమ్మారి నుంచి ప్రజలకు కాపాడేందుకు తీసుకున్న చర్యలు, అందించిన వైద్యం..ఆ తర్వాత మూడేళ్ల కాలంలో నిబద్ధతతో అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అగత్యం లేకుండా ఇళ్ల ముంగిటకే అందిస్తున్న సేవలు, విద్య, వైద్య, వ్యవసాయం..ఇత్యాది రంగాల్లో సాధించిన పురోగతి..ఇవ న్నీనూ 40 ఇయర్స్ ఇండస్ట్రీ చంద్రబాబుతో పోల్చి చూసినప్పుడు ఆయన చేసిందేమీ లేదని ప్రజలకు అవగతమైంది. జనంలో ఆయన ప్రభ మసకబారింది. కూటమితో జతకట్టినా మరోవైపు జగన్ గ్రాఫ్ పెరిగిందని వివిధ సర్వేల ఫలితాలు బాబుకు కంటికి కునుకులేకుండా చేస్తున్నాయి. దీంతో ఆయన విచక్షణ కోల్పోయి నోరు పారేసుకుంటున్నారా? అంటే అవుననే ప్రజల నుంచి సమాధానం వస్తోంది. ఇటీవల నెల్లూరు జిల్లా పర్యటనలో ఆయన ‘జగన్..రేపు నిన్ను చంపితే ఏమవుతుంది?’ అని ప్రసంగించడంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. ఇలా దిగజారుడు హత్యా రాజకీయాలు చేయడానికి బదులు రాజకీయాల నుంచి తప్పుకుని శేషజీవి తాన్ని ప్రశాంతంగా గడపాలంటున్నారు సామాన్య జనం.

- (పలమనేరు/కుప్పం)

చంద్రబాబు అధికారం కోసం ఏమైనా చేస్తాడు



చంద్రబాబు కాలేజీ చదివే రోజుల్లో విద్యార్థుల మధ్య గొడవలు పెట్టి నాయకుడిగా ఎది గాడు. తరువాత చంద్రగిరి జనానికి మోసం చేసి రాజకీయంగా ఎదిగాడు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి, ఆయన్ను మానసికంగా హత్య చేసి ముఖ్యమంత్రి పీఠం ఎక్కాడు. పార్టీలో రెండో నాయకుడనే వాడే లేకుండా ఎక్కడికక్కడ తన పార్టీ వారినే అన్నివిధాలా దెబ్బకొడుతూ వచ్చాడు. ఇప్పుడు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రినే చం పాలని చూస్తున్నాడు. ఆయన అధికారం కోసం ఏదైనా చేస్తాడు. ఎంత మందినైనా చం పించేందుకు వెనుకాడరేమో! –కుట్టి, సింగాపురం, కుప్పం మండలం


ప్రజలకు ఏం సంకేతాలిచ్చినట్టు?



చంద్రబాబుకు రాష్ట్రమన్నా, ప్రజలన్నా అధికారం తరువాతే. చేతికి రక్తమంటకుండా ఏమైనా చేయించగల ఘనుడు. అధికారం లేకపోవడంతో ఆయనకు పిచ్చెక్కినట్టు ఉంది. సాక్షాత్తు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైనే అంతలా ద్వేషం చిమ్ముతు న్నారంటే ప్రజలకు ఏం సంకేతాలిచ్చినట్టు? ఆయనకు అధికారం కట్టబెడితే రాష్ట్రం ఏమవుతుందో అనే ఆలోచనలో ప్రజలు పడ్డారు.

–శ్రీనివాసులు, గుడ్లనాయనపల్లె, కుప్పం మండలం


సీఎంను టార్గెట్ చేయడం తగదు



జగన్‌పై దాడులు చేయండి.. అవసర మైతే చంపండి.. మీపై ఎన్ని కేసులంటే అం తలా పార్టీలో గౌరవం పెరుగుతుందంటూ ఇటీవల మీటింగులో చంద్రబాబు చెబు తున్న మాటలు. చంద్రబాబు రెచ్చగొట్టినట్టు దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయలేదు. ఇంత అనుభవం ఉందని గొప్పలు చెప్పుకొనే బాబు ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం చాలా బాధగా ఉంది. ప్రజలకు ఏమి చేశాం? ఏమి చేస్తాం? అనేది చెప్పకుండా ఎప్పుడూ జగ న్‌ను టార్గెట్ చేయడం చంద్రబాబుకు తగదు.

–సయ్యద్ మొహిద్దీన్, న్యాయవాది, పలమనేరు

బాబుకు వయసు పెరిగే కొద్దీ బుద్ధి తగ్గుతోంది



చంద్రబాబుకు వయసు పెరిగేకొద్దీ బుద్ధి పెరగాలేగానీ ఆయనకు కోపం, అస హనం ఎక్కువవుతోం ది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా సీఎం కావాలని ఆయన పడుతున్న పాట్లు, ఇస్తున్న నమ్మశక్యం కాని హామీలు, బలవంతపు కూటములు చూస్తుంటే రాజకీ యాల కోసం ఇంతలా దిగజారిపోతారా? అని అసహ్యం వేస్తోంది. చంద్రబాబు రాజకీయా లను చూసిన తర్వాత మాలాంటి యువకులు రాజకీయాలకు దూరంగా ఉండాలనిపిస్తోంది.

–రాహుల్ రెడ్డి, కూర్మాయి, పలమనేరు మండలం

రాజకీయాలు హుందాగా ఉండాలి



చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీద దాడి చేయాలంటూ ప్రజలను ప్రేరేపించడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదు. చంద్రబాబు రాజకీయాలు హుందాగా చేయాలి. గతంలో సీఎంగా పనిచేసిన చం ద్రబాబు రాష్ట్రానికి చేసిన తానేం చేశారో చెప్పి ఓట్లు అడగాలే తప్ప సీఎం జగన్‌పై దాడి చేయండి..చంపేయండి అని వ్యాఖ్యలు చేయడం సరికాదు. ఇలా వ్యాఖ్యలు చేసి ప్రజ లను రెచ్చగొట్టి, దాడులకు ఉరిగొల్పడం లాంటి పనులను చంద్రబాబు నాయుడు మానుకోవాలి. లేదా రాజకీయాల నుంచి తప్పుకుని ప్రశాంత జీవితం గడపాలి.

–మంజునాథ్, పచ్చార్లమాకులపల్లె

బాబు స్థాయి మరచి మాట్లాడటం తగదు



జగన్‌మోహన్ రెడ్డి నిన్ను చంపితే ఏమి చేస్తావని మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సభలో ప్రసంగించటం ఆయన స్థాయి తగదు. చంద్రబాబు జగన్ చంపడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు అర్థమ వుతుంది. ఇలాంటి వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయితే హత్యా రాజకీయలే తప్ప వేరే ఉండదు. బహిరంగ సభల్లో ముఖ్యమంత్రినే బెదిరిస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటి? –వెంకటేష్, శ్రీలంక కాలనీ, కుప్పం

యువతకు ఏం సందేహిస్తున్నావ్ బాబూ?



బహిరంగ సభలో ముఖ్యమంత్రిని చంపేస్తే ఏం చేస్తావని బెదిరించడం సరికాదు. సీఎం స్థాయి వ్యక్తినే అలా బెదిరిస్తే చంద్రబాబు తన స్వార్థం కోసం ఎంతటి దారుణానికైనా తెగిస్తారని ప్రజ లకు చెప్పినట్లే కదా! సీఎం జగన్‌పై ఆయన ఎం తగా రగిలిపోతున్నారో ఆయన వ్యాఖ్యలే చెబు తున్నాయి. ఆయన యువతకు ఏం సందేశమిస్తు న్నట్టు? సోముశేఖర్, గుండ్లసాగరం, కుప్పం మండలం

క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ కార్యకర్తలకు పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలో ఆహ్వానించిన నేతలు

యాదమరి(బంగారుపాళెం): మండలంలోని దిగువకంతలచెరువుకు చెందిన 50 మంది టీడీపీ కార్యకర్తలు ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీలో చేరారు. నియోజకవర్గ పరిశీలకులు మోహన్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ ధనంజయరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి వారికి పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరామని వెల్లడించారు. రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపీపీ రవీంద్రబాబు, మాజీ జెడ్పీటీసీ మనోహర్ పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో కలెక్టర్, ఎస్పీ



కలెక్టర్, ఎస్పీకి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

కాణిపాకం: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని ఆదివారం కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ మణికంఠ చందోలు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక స్వామి దర్శనం కల్పించారు. ఆశీర్వచనంతోపాటు స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులకు వేసవి తరగతులు



బహుమతులు అందుకున్న చిన్నారులు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు బీసీ కాలనీలోని చర్చిలో చిన్నపిల్లలకు వేసవి తరగతులు వారం రోజులుగా నిర్వహించినట్లు పాస్టర్ ధనరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకుని కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రాజశేఖర్, రాజేష్, రీన, సుశీల, టైటస్, సునిత, సత్యవతమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

టాటా ఏస్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

చౌడేపల్లె: చౌడేపల్లె– సోమల మార్గమధ్యలోని ఆమినిగుంట ఆర్చి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ యువకుడికి తీవ్రగాయాలయ్యాయి బూరగపల్లెకు చెందిన ప్రదీప్, ప్రవీణ్ బైక్‌లో చౌడేపల్లెకు బయలుదేరారు. ఆమినిగుంట వద్ద వెళ్తుండగా, అదేసమయంలో ఆమార్గంలో వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈఘటనలో ప్రదీప్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు రెఫర్ చేశారు. వాహనదారుడి నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది అదుపుచేశారు.

పోస్టల్ బ్యాలెట్లకు టీడీపీ నేతల ప్రలోభాలు

పుంగనూరు: పోస్టల్ బ్యాలెట్ల కోసం టీడీపీ నేతలు ప్రలోభాలకు గురిచేశారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులకు సంబంధించి ఆదివారం స్థానిక బసవరాజ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో 2,062 మందికిగాను 1,507 మంది వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్లను ఎలాగైనా తమ పార్టీకి వేయించుకోవాలని టీడీపీ నేతలు ఓటుకు రూ.5వేలు ఇస్తామని తాయిలాలు ఎర వేశారు. ఉద్యోగులు ససేమిరా అనడంతో ఖంగుతిన్నారు. దీంతో బెదిరింపులకు దిగారు. అయినా వాటికి తలొగ్గక ఓట్లు వేయడంతో తెలుగుదేశం వర్గాలకు మింగుడు పడలేదు. కొంతమంది ఉద్యోగులు, తెలుగుదేశం వారితో కుమ్మక్కై బెదిరింపులకు దిగడం సరికాదని పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టల్ బ్యాలెట్ల కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ రాఘవరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వ్యక్తి ఆత్మహత్య



ఎల్లప్ప మృతదేహం

చౌడేపల్లె: మండలంలోని పుదిపట్ల పంచాయతీ మిట్టూరుకు చెందిన ఎల్లప్ప(46) ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు.. బార్బర్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకునే ఎల్లప్ప జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు. అప్పిచ్చిన వారి ఒత్తిడి అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని గ్రామస్తులు వెల్లడించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎల్లప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మీకు తోడూనీడై ఉన్నాం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



వీరశైవలింగాయతుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న నేతలు



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికీ తోడూనీడై మేము ఉన్నామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో పలు కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. తొలుత మార్వాడి సేట్ల సంఘ నాయకులు ముఖేష్, కైలాష్‌లతో సమావేశం నిర్వహించారు. అలాగే ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో పాల్గొన్నారు. ఏ అవసరం వచ్చినా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వీరశైవ లింగాయతుల సంఘ నాయకుడు నాగరాజ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. రజక సంఘ నాయకులు మురుగేష్, హేమంత్, శోభ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్దిరెడ్డి పాల్గొన్నారు. మంత్రికి మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈనెల 13న తప్పకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మార్వాడి సేట్ల సంఘ నాయకులు దినేష్, ఓంప్రకాష్, రణవీర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు రెడ్డెప్పశెట్టి, పీఎల్.ప్రసాద్, బాబు, భానుప్రకాష్, లింగాయతుల నాయకులు రెడ్డెప్ప, శంకరప్ప, నంజుండప్ప, బసవరాజు, మంజు, రజక సంఘ నాయకులు శ్రీనివాసులు, రవి, నాగరాజ, భారతి, జయసుధ, కవిత, బలిజ సంఘ నాయకుడు తుంగా మంజునాథ్ పాల్గొన్నారు.

మోదీ వచ్చినా మాకు ఢోకా లేదు

రాజంపేట పార్లమెంటు ఎన్నిక ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీని తీసుకొస్తామని కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రచారం చేస్తున్నాడని , ప్రధాని వచ్చినా తమకు ఢోకాలేదని, ఎంపీగా మిథున్‌రెడ్డి మీ అందరి సహకారంతో అఖండ విజయం సాధిస్తారని మంత్రి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘ సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్నారని తెలిపారు.రాష్ట్ర విభజనలో ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసి, కాంగ్రెస్ పార్టీకి కూడా వెన్నుపోటు పొడిచిన నమ్మకద్రోహి కిరణ్ అని మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లారామచంద్రారెడ్డి చంద్రబాబు పర్యటనను రాజకీయం చేసి లబ్ధి పొందాలన్న దురుద్దేశంతో పోలీసులపై దాడులు చేశారని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైపు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రెండవ సారి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ పాల్గొన్నారు.

పెద్దాయన, మిథున్‌రెడ్డిని గెలిపించండి

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట గెలిపించాలని కోరుతూ మాజీ సైనికులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంఘ నాయకులు సీడీ కృష్ణప్ప, నాన బాలగణేష్, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, రెడ్డెప్ప, వేణుగోపాల్, హరిమొదలి, బాబు, హనుమంతరెడ్డి, జవహర్, వీకే రెడ్డి ఆధ్వర్యంలో మేలుపట్ల, కొత్తపేట ప్రాంతాలలో ప్రచారం చేశారు. అలాగే సుగాలిమిట్ట, చిన్నతాండ గ్రామాలలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి ప్రచారం చేశారు. డాక్టర్ శరణ్, వైస్ ఎంపీపీ సరోజమ్మ, ప్రభాకర్‌నాయక్, వేణునాయక్, శ్రీనివాసులు, బీటీ. అతావుల్లా, రవిచంద్ర, శ్రీనివాసులురెడ్డి, మహేంద్రరావు పాల్గొన్నారు.



పుంగనూరులో భాస్కర్‌రెడ్డి, నాగరాజారెడ్డి

పులిచెర్లలో అనూషారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ నేతలు అనూషారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి రెడ్డివారిపల్లె పంచాయతీలో ఆదివారం ఇంటింటా నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, నేతలు మురళీధర్, రెడ్డీశ్వరరెడ్డి, రాయల్‌మోహన్, చంద్రశేఖరరెడ్డి, విజయభాస్కరరెడ్డి, భాస్కరరెడ్డి, చెంచురెడ్డి, ప్రసాద్, రవీంద్రారెడ్డి, ప్రభాకర్, గోవిందరెడ్డి, సంతోష్, అమరనాథరెడ్డి, మధు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని రొంపిచెర్ల, గానుగచింత, బొమ్మయ్యగారిపల్లె పంచాయతీలో ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు. ప్రచారంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, నీలుఫర్, సురేంద్రనాయుడు, బాబు, జయరామయ్య, నాగరాజ, హేమలత, రమణమ్మ, కోటా వెంకటరమణ, సైఫుల్లాఖాన్, ముజీబ్, రవి, కుమార్, కరీముల్లా, లక్ష్మయ్య, చిన్న నాగరాజ, అలీంఖాన్, మస్తాన్, మల్లికార్జునరెడ్డి, ఐడియా కాలేషా, హిమయత్ అలీబేగ్, బావాజీ, సిరాజ్‌వున్నీసా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపిద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం రాత్రి జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, రాజు, యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మణిరాజుతో కలిసి శెట్టిపేట పంచాయతీ ఎర్రపల్లెలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సర్పంచ్ ఓబులిరెడ్డి, ఉపసర్పంచ్ మురళి, మణిరాజు, శంకరప్ప, హనుమంతురెడ్డి పాల్గొన్నారు. చౌడేపల్లె టౌన్‌లో మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, సర్పంచ్ వరుణ్‌భరత్, ఉపసర్పంచ్ అల్తాఫ్, బోయకొండ డైరెక్టర్ పవన్ ప్రచారం చేశారు.



రెడ్డివారిపల్లెలో అనూషారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి ప్రచారం



పుంగనూరులో మాజీ సైనికులు



ఎర్రపల్లెలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నేతలు



రొంపిచెర్లలో నేతల ప్రచారం

జగనన్నతోనే బంగారు భవిష్యత్



టేకుమందలో ప్రచారం చేస్తున్న నేతలు

- పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

బంగారుపాళెం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం ఉదయం టేకుమంద గ్రామం, రాత్రి మహాసముద్రం పంచాయతీలో నేతలతో కలిసి సునీల్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. మహాసముద్రం గ్రామంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గమనించి ఓటువేయాలని పిలుపునిచ్చారు. 2014–19 టీడీపీ పాలన, 2019–2024 మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తారతమ్యాలను గమనించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సార్వత్రిక ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీగా రెడ్డెప్పని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, సర్పంచ్ షర్మిళ, రత్నయ్య, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అమరనాథ్, నియోజకవర్గ పరిశీలకులు మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుగుణాకర్‌రెడ్డి, సింగిల్ విండో, ఏఎంసీ చైర్మన్లు దత్తాత్రేయరెడ్డి, నారే సోమశేఖర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, మండల ఎస్సీ, బీసీ, మైనారిటీసెల్ అధ్యక్షుడు నాగరాజ, దొరస్వామి, హిదాయత్, మండల సేవాదళ్ అధ్యక్షుడు ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

అక్కాచెల్లెమ్మలు జగనన్నను ఆశీర్వదించాలి



సైమాఘంలో మాట్లాడుతున్న సునీల్,



నల్లపురెడ్డిపల్లెలో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న సునీల్

తవణంపల్లె: మహిళా పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి అని వచ్చే ఎన్నికల్లో అక్కాచెల్లెమ్మలు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించాలని పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం అరగొండ పంచాయతీ పరిధిలోని చారాల, సైమాఘం, నల్లపురెడ్డిపల్లె, కొండ్రాజుకాలువ పంచాయతీలోని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అరగొండలో పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచ్ రాజేశ్వరమ్మ, నేత కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ముద్రించి ఎమ్మెల్యే, ఎంపీలకు రెండు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండల పార్టీ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్‌రెడ్డి, రాజేశ్వరమ్మ, కరీం, నేతలు కిషోర్ రెడ్డి, నరోత్తమరెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, పార్థసారథిరెడ్డి, సందీప్‌రెడ్డి, ప్రశాంతకుమార్, మల్లుదొరై, జగదీష్‌రెడ్డి, గోపిరెడ్డి, ధిలీప్, లోకనాథ మండడి, గాంధీబాబు, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, శరత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, సుకేష్‌రెడ్డి, ధనంజయరెడ్డి, జగన్నాథరెడ్డి, పాలాక్షిరెడ్డి,విజయకుమార్‌రెడ్డి, సిద్ధారెడ్డి, సుజిత్‌రెడ్డి, మురుగన్, కుమార్, షణ్ముగం, డేవిడ్, దిలీప్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, సత్యారెడ్డి, చంటి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

యాదమరి(బంగారుపాళెం): ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ధనుంజయరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఆయన దాసరాపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీపీ సురేష్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



దాసరాపల్లెలో ధనుంజయరెడ్డి ప్రచారం

పూతలపట్టులో..

పూతలపట్టు: పంటపల్లి పంచాయతీ పరిధిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌ను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నేతలు నిరంజన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మహేంద్ర, గోవర్ధన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, చిన్నబ్బ, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న నేతలు

పూతలపట్టులో రెచ్చిపోయిన టీడీపీ నేతలు



పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు



పోలీసులతో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

- బహిరంగంగా పోస్టల్ బ్యాలెట్‌కు నగదు పంపిణీ
- పోలింగ్ కేంద్రానికి కూతవేటు దూరంలోనే పంపిణీ చేసిన వైనం
- అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, నేతలు
- టీడీపీకి సహకరించిన పోలీసులు

పూతలపట్టు/కాణిపాకం: పూతలపట్టులో టీడీపీ నేతలు రెచ్చిపోయారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరించారు. బహిరంగంగా పోస్టల్ బ్యాలెట్‌కు నగదు పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రానికి కూతవేటు దూరంలోనే పాగా వేసి డబ్బులు పంపకం మొదలుపెట్టారు. పసుపు జెండాలతో ప్రలోభాలు గురిచేశారు. దీంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, శ్రేణులు రంగంలోకి దిగారు. నగదు పంపిణీని అడ్డుకున్నారు. ఈక్రమంలో వైఎస్సార్‌సీపీ–టీడీపీ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. టీడీపీ డబ్బుల పంపిణీపై పోలీసులు ఏ మాత్రం పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ శ్రేణులు భగ్గుమన్నారు.

ఓటుకు.. పచ్చనోటు..

పూతలపట్టు మండల కేంద్రంలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభమైంది. స్థానిక జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా...ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. తెలుగు తమ్ముళ్లు ఉద్యోగులకు ఎరవేసేందుకు మొదలుపెట్టారు. పోలింగ్ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బస్ షెల్టర్‌ను కేంద్రంగా చేసుకున్నారు. ఆ మీదుగా వచ్చే ఓటర్ల వాహనాలను అడ్డగించి బలవంతంగా వారి వివరాలు అడిగి నగదు చేతిలో పెట్టారు. ఓటుకు రూ. 3వేల చొప్పున పంపిణీ చేశారని, దీనిపై అధికారులు, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ....

టీడీపీ నేతలు ఉద్యోగులకు ఓటుకు నోటు ఇస్తున్నారని తెలుసుకుని పోస్టల్ కేంద్రానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సునీల్‌కుమార్, నేతలు చేరుకున్నారు. బస్‌షెల్టర్ వద్ద డబ్బులు పంచుతున్నారని అధికారులకు వివరించారు. బస్‌షెల్టర్ వద్ద టీడీపీ డబ్బుల పంపిణీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో టీడీపీ–వైఎస్సార్‌సీపీ నేతల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇలా మాట..మాట పెరిగి ఉద్రిక్తత వాతావరణానికి దారితీసింది. పోలీసులు రంగం ప్రవేశం చేశారు. అయితే ఓటుకు నోటును మాత్రం అడ్డుకోలేకపోయారు. ఈకారణంగా వైఎస్సార్‌సీపీ నాయకులు భగ్గుమన్నారు. పోలింగ్ కేంద్ర సరళిని పరిశీలించేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను అనుమతించకపోవడంతో అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అయితే టీడీపీ అభ్యర్థి మురళీమోహన్‌ను మాత్రం పోలింగ్ కేంద్రానికి అనుమతించడంపై సర్వత్రవిమర్శలు వెలువెత్తాయి.

పోలింగ్ ఇలా...

ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగింది. పూతలపట్టు నియోజకవర్గంలో 1,293 ఓట్లు పోలైయ్యాయని ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు.